



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

బుధవారం | 20 ఆగష్టు 2025

పేజీలు 8




# శభాష్ చమర్తి

- ఒంటిమిట్ట విజయంపై పలువురి నాయకుల హర్షం
- ఇదే ఊపు కొనసాగించాలి
- పార్టీ అండగా ఉంటుంది
- యువతకు మరింత అవకాశాలు



**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** శభాష్ చమర్తి, ఇదే ఊపు కొనసాగించాలి, పార్టీ అండగా ఉంటుంది, యువతకు మెరుగైన అవకాశాలు కల్పించాలి అంటూ రాజంపేట పార్లమెంటు టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజుని అమరావతిలోని పార్టీ పెద్దలు అభినందించారు. మంగళవారం ఒంటిమిట్ట జడ్పీటిసి ఉప ఎన్నికలలో ఘన విజయం సాధించిన సందర్భంగా ఒంటిమిట్ట జడ్పీటిసి ముద్దుకృష్ణారెడ్డితో కలిసి రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు మంగళవారం పలువురు నాయకులను కలిశారు. టిడిపి రాష్ట్రఅధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, కుమార్ చౌదరితోపాటు మిగతా 2లో

## రేపటి నుంచి ఈ క్రాప్ బుకింగ్

3లో

## వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు






## ప్రజాసమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషించాలి



- -రెవిన్యూ అధికారులు నిబద్ధతతో పనిచేయండి
- -రెవెన్యూ అధికారులకు శిక్షణ కార్యక్రమం
- -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

2లో

## ఆకేపాడులో వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న వైయస్ జగన్

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు అనిల్ కుమార్‌రెడ్డి కుమారుడు ఆర్కే పార్టీ అనురాగరెడ్డి, వరదీక్షిత్ రెడ్డి వివాహ రిసెప్షన్‌లో పాల్గొనడానికి రాజంపేట మండలం ఆకెపాడులోని ఎమ్మెల్యే ఆకేపాటి ఎస్టేట్‌కు మంగళవారం మిగతా 2లో






# రెండున్నర కోటి వార్షిక ప్యాకేజీతో కోడూరు కుర్రాడు ప్రతిభ



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు టౌన్ సూర్యానగర్ కి చెందిన అదునుకోట యశ్వంత్ అమెరికా - క్యాలిఫోర్నియా రాష్ట్రము - శాంటాక్లారా పట్టణములోని సర్వీస్, కంపెనీకి సంవత్సరానికి రెండున్నర కోటి రూపాయల వేతనముతో సెలెక్ట్ అయినందుకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు ఆనందము వ్యక్తపరిచినారు. యశ్వంత్ చిన్నప్పటి నుండి అత్యంత ప్రతిభతో చదివి ప్రతిష్ఠాత్మకమైన ఐఐటి ఖరగ్పూర్ బి.టెక్. సియస్. ఇ. లో సీటు సాధించి నాల్గవ సంవత్సరములోనే క్యాంపస్ సెలక్షన్లో అమెరికా - టెక్సాస్ రాష్ట్రము - హ్యూస్టన్ పట్టణములోని థర్డ్ ఏఐ కంపెనీకి కోటి రూపాయల ప్యాకేజీతో సెలెక్ట్ అయ్యారు. తరువాత ఏఐపై పట్టుసాధించి 3 సంవత్సరములలోనే రెండున్నర కోటి పైగా వార్షిక వేతనమును పొందాడు.ఇంతటి ఘన విజయాన్ని సాధించిన యశ్వంత్ను తల్లిదండ్రులైన అదునుకోట చంద్రశేఖర్ - మాధవిలతో పాటు గౌరీశంకర్ స్కూల్ కరస్పాండెంట్ అదునుకోట గోపినాథ్ ప్రత్యేకముగా అభినందిచారు. యశ్వంత్ హై స్కూలింగ్ మొదట రైల్వే కోడూరులోని గౌరీశంకర్ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు తరువాత గుడివాడలో విశ్వభారతి స్కూల్ నందు, విజయవాడలో చైనా బ్యాచ్ లో ఇంటర్ చదివాడు. పదవ తరగతిలో 10/10 మార్కులతో, ఇంటర్మీడియట్లో 982/1000 మార్కులతో, ఎ.పి. ఎంసెట్ 15 ర్యాంకుతో, తెలంగాణ ఎంసెట్ 15 వ ర్యాంకుతో, జెఇఇ మెయిన్స్లో 390 ర్యాంకుతో, అడ్వాన్సులో 233 ర్యాంకుతో (అన్నింటిలోను జనరల్ కేటగిరిలో) అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఐఐటి ఖరగ్ పూర్ బి.టెక్ సియస్సి కోర్సులో జాయిన్ అయ్యాడు. యశ్వంత్ తనలాగా చదవాలనేవారికి సూచనలు, సలహాలు ఇచ్చేందుకు త్వరలోనే కెరీర్ గైడెన్స్ ద్వారా అందుబాటులో ఉంటూ చిన్నప్పటి నుండి ఎలా చదవాలి, రోజుకు ఎన్ని గంటలు చదవాలి, ఏఏ సబ్జెక్టులలో పట్టుసాధించాలి, ఏ సబ్జెక్టులు చదివితే మనకు పై తరగతులలో ఉపయోగ పడుతాయి, పై తరగతులలో ఏ సబ్జెక్టులు తీసుకొని చదివితే మనకు క్యాంపస్ సెలక్షన్లలో ఉపయోగపడుతాయి. వంటి సూచనలు, సలహాలు ఇస్తానని యశ్వంత్ చెబుతున్నారు.ఇలాగే అదునుకోట యశ్వంత్ మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహింతాలని, తన సూచనలు, సలహాలు ఇతరులకు ఉపయోగపడాలని కోరుకుందాము.





## శభాష్ చమర్తి

**(మొదటి పేజీ తరువాయి)**పలువురూ నీ కలిసారు. ఈ సందర్భంగా వారు ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలలో విజయం సాధించిన, సాధించేందుకు కృషిచేసిన జగన్మోహన్‌రాజును, ముద్దుకృష్ణారెడ్డిని, వీరితోపాటు ఒంటిమిట్ట మండలానికి చెందిన నాయకులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏళ్లుగా వైసీపీకి కంచుకోటగా మారి, టిడిపికి విజయం లేని చోట అన్న విజయం సాధించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా యువత రాజకీయాల్లోకి వచ్చి పార్టీకి సేవలు అందించాలని ఆయన తెలియజేశారు. జడ్పిటిసిగా ఎన్నికైన ముద్దుకృష్ణారెడ్డి రాబోవు 30, 40 ఏళ్లు తెలుగుదేశం పార్టీ సేవలందించాలని, అలాగే నిరంతరం రాజంపేట నియోజకవర్గంలో టిడిపికి అయివు పట్టుగా ఉన్న జగన్మోహన్ రాజు లాంటి నాయకులు టిడిపికి కావాలని వారు తెలియజేశారు.అలాగే యువతకు పెద్దపీట వేయాలని, యువతకు ప్రధాన ఇస్తే భవిష్యత్తులో పార్టీ బలోపేతం అవుతుందని వారు సూచించారు. ఇందుకు చమర్తి మాట్లాడుతూ అధిష్టానం అండదండలు, పార్టీ నాయకుల మద్దతు, జిల్లా మంత్రుల సహకారం, స్థానిక నాయకుల ప్రోత్సాహం, రాష్ట్ర యువ నాయకుల కృషితో ఒంటిమిట్టలో విజయం సాధించామనీ, టిడిపిని నమ్మి ఓట్లు వేసిన ఒంటిమిట్ట ప్రజలకు అభివృద్ధి కానుక అందిస్తామని చమర్తి తెలియజేశారు.

## ఆకేపాడులో వివాహ రిసెప్షన్‌లో పాల్గొన్న వైయస్ జగన్



**(మొదటి పేజీ తరువాయి)**విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని హెలిప్యాడ్ వద్ద పలువురు నేతలు కలిసి పుష్పగుచ్చాలని అందజేసి స్వాగతం పలికారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వారిలో మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మాజీమంత్రి ఆదిమూలం సురేష్, కడప కార్పొరేషన్ చైర్మన్ సురేష్ బాబు, సుగవాసి బాలసుబ్రమణ్యం, రాజంపేట మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసుల రెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ అధినేత చొప్ప గంగిరెడ్డి, కార్యదర్శి చొప్ప ఎల్లారెడ్డి, మిరియాల సురేఖ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను వై.యస్. జగన్ ఆశీర్వదించారు. జగన్ రాక ఆ ప్రాంతమంతా జనసంద్రమైంది. పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. వారికి అభివాదం జగన్ తరలి వెళ్లారు.

# ప్రజాసమస్యల పరిష్కారంలో రెవెన్యూ శాఖ కీలకపాత్ర పోషించాలి






**రాజంపేట, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్వీకరించిన విజ్ఞప్తులు, భూముల రీ సర్వే, భూ వివాదాల పరిష్కారం, రికార్డుల అప్డేషన్ వంటి రెవెన్యూ అంశాల్లో కీలక పాత్ర పోషించి నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాజంపేట పట్టణంలోని కళాంజలి కళ్యాణమండపం నందు రెవెన్యూ పరిపాలనలో పారదర్శకత, సమయపాలన, ప్రజా సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధితో పని చేయడంపై రెవెన్యూ శాఖ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రాజేంద్రన్, రాజంపేట డివిజనల్ సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావన, డిఆర్ఓ మధుసూదన్ రావు, మండల తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పీజీ ఆర్ఎస్ ద్వారా స్వీకరించిన వినతులు, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ వివాదాల దరఖాస్తులు, భూముల రీ సర్వే, రికార్డుల అప్డేషన్ తదితర అంశాల్లో రెవిన్యూ సిబ్బంది కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రతి అధికారి నిజాయితీ, పారదర్శకతతో సేవలు అందించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రజలను కార్యాలయాలకు పదేపదే తిప్పుకోవడం, నిర్లక్ష్యపు సమాధానాలు ఇవ్వకుండ మెరుగైన సర్వీసులు అందిస్తే రెవెన్యూ సిబ్బందికి తద్వారా జిల్లాకు, ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి ఎవరూ ఇబ్బంది పడకుండా రెవెన్యూ సేవలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.రెవెన్యూ ఉద్యోగులందరూ ప్రజలకు జవాబుదారీతనం తో పని చేస్తూ ప్రజల వినతులను నిర్దిష్ట కాలపరిమితిలోగా పరిష్కరించాలన్నారు. సమయపాలనతో పాటు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది రెవెన్యూ అంశాల్లో మెరుగ్గా పని చేసి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రతి రెవెన్యూ అధికారి తన పనిలో బాధ్యత, క్రమశిక్షణ, నిబద్ధతతో వ్యవహరించాలని సూచించారు. వివిధ రెవెన్యూ అంశాల్లో నిర్దేశించిన శిక్షణా కార్యక్రమాల ద్వారా అధికారులు తమ పనితీరును మరింత మెరుగుపరచి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలన్నారు. రెవిన్యూ శాఖ ద్వారా ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తే జిల్లాకు, ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకుముందు రెవెన్యూ అంశాలకు సంబంధించి ఎగ్జిక్యూటివ్ మెజిస్టీరియల్ పవర్స్, భూమి రికార్డుల శుద్ధి (ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్) మరియు భూ అక్రమణల నివారణ సంబంధిత అంశాలపై జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ అధికారులకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. అలాగే ప్రజలతో వ్యవహరించే విధానంపై (హౌ టు ఇంట్రాక్ట్ విత్ పబ్లిక్ ) డిఆర్ఓ అధికారులకు శిక్షణ ఇస్తూ ప్రజలతో మర్యాదపూర్వకంగా, వేగవంతంగా సేవలు అందించేలా సూచించారు. పాత భూ వివాదాల పరిష్కారం (ఓల్డ్ డిస్ప్యూట్స్) పై కలెక్టరేట్ సూపరింటెండెంట్ శిక్షణ ఇచ్చి, రికార్డుల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవడం, సమస్యలను నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించడంపై దృష్టి సారించే అంశాలపై శిక్షణ నిచ్చారు.



# అన్నదాత సుఖీభవ రైతులకు ముఖ్య గమనిక

**చిన్నమండెం మేజర్ న్యూస్:** పట్టాదారు ఆధార్ సీడింగ్, అప్లికేషన్ పెండింగ్ తదితర సమస్యలు ఉండి అర్హత ఉన్నప్పటికీ అమౌంట్ పడని వారికి ఆగస్టు 25వ తేదీ వరకు అర్జీ పెట్టుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. సదరు రైతులు మీ సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించవచ్చని అన్నారు. పేమెంట్ ఇప్పటికే ప్రాసెసింగ్ చూపిస్తున్న వారికి అర్జీ అవసరం లేదు, అమౌంట్ పడుతుంది

## ఆలయ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ విరాళం

**- ఆలయ నిర్వహణ కమిటీకి రూ.50 వేలు అందజేత**



**కురబలకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి నియోజకవర్గం,కురబలకోట మండలం,దిగువ కొంగవారిపల్లి,గొల్లపల్లి రోడ్డు వద్ద నిర్మించిన శ్రీకృష్ణ పరమాత్ముడి ఆలయ అభివృద్ధి కొరకు తంబళ్లపల్లె నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే జి.శంకర యాదవ్ రూ.50 వేలు విరాళంగా అందజేశారు.స్థానిక టిడిపి నాయకులు మంగళవారం ఈ నగదును ఆలయ నిర్వహణ కమిటీకి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.శంకర్ యాదవ్ ఎమ్మెల్యేగా పనిచేసినప్పుడు ఆలయాల నిర్మాణం,అభివృద్ధికి ప్రత్యేక కృషి చేశారని కొనియాడారు. ప్రస్తుతం శ్రీకృష్ణ ఆలయం అభివృద్ధికి రూ.50 వేలు అందజేయడం ప్రశంసనీయమన్నారు.ఆ శ్రీకృష్ణ పరమాత్ముని ఆశీస్సులతో మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ రాజకీయంగా ఉన్నతపదవులు ఆలంకరించాలని,వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన వైసీపీ నాయకులు

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరు టౌన్ తులసీరామ్ కళ్యాణ మండపము నందు నార్జాల కొండయ్య కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని దంపతులు కాబోతున్న నవ వధూవరులు ఇరువురికి శుభాకాంక్షలు తెలియజేసిన కోడూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిహెచ్ రమేష్ బాబు, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర ,రంగనాయకులపేట వైసీపీ ఇన్చార్జ్ యనమల రత్తయ్య, కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువజన అధ్యక్షులు దాడిశెట్టి సిద్దు రాయల్, వాసబాబు మొదలవారు పాల్గొన్నారు.

# వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

**సుండుపల్లె మేజర్ న్యూస్:** సుండుపల్లె మండల పరిధిలోని మాచిరెడ్డి గారిపల్లి పంచాయతీ కతారుమూడుకు చెందిన పంటగిరి భూదేవి ఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ముత్యాల శ్రీనివాసులు తెలిపారు. వివరాలలోకి వెళ్తే మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధిత బాలిక తల్లి భూదేవి ఫిర్యాదు మేరకు కతారుముడుకు ఎస్టీ కాలనీకి చెందిన మేకల శివ అను వ్యక్తి పై ఫోక్సొ కేసు నమోదు చేశారు.

# రేపటి నుంచి ఈ క్రాప్ బుకింగ్

**చిన్నమండెం మేజర్ న్యూస్:** కొత్తపల్లి గ్రామపంచాయతీలో బుధవారం నుండి ఈ క్రాస్ బుకింగ్ చేయడం జరుగుతుందని గ్రామంలోని అన్ని పల్లెల్లో రైతులు అగ్రికల్చర్ అధికారికి వచ్చిన సద్వినియోగం చేసుకోవాలని అగ్రికల్చర్ అధికారి ప్రకటన ద్వారా తెలిపారు. బుధవారం నేరేల్లవంకపల్లెలో అందరూ పల్లెలో ఉండి సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతుల దగ్గర లేటెస్ట్ 1బి, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డుతో తమను సంప్రదించాలని వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు.

# పిల్లల పట్ల విపరీతమైన అంచనాలు

కేసు 1:
ఓ తల్లి పిల్లలు చదవడం లేదని ఆత్మహత్య చేసుకుంది. ఇది కేవలం చదవని బాధ వల్ల? కాదేమో%౅% ఆమె తన పిల్లలపై పెంచుకున్న అనవసరమైన అంచనాల వల్ల!

కేసు 2:
ఎల్కేజీ చదువుతున్న బుజ్జిపాప హోంవర్క్ చేయలేదని, ఆమె తల్లి – "మరీ చిన్నారి కదా!" అని ఆలోచించకుండా %-% "పక్కింటి పిల్లల్ని చూడు, వాళ్ళు ఎంత బాగా చదువుతున్నారో!" అంటూ కొట్టటం... తిట్టడం ....ఈ సంఘటన తర్వాత ఆ చిన్నారి నన్ను కలిసినప్పుడు %-% "మేడం... మమ్మీ నన్ను ప్రేమించదా?" అని ప్రశ్నించింది. ఆ ప్రశ్నలో మానసిక వేదన, భయం, భద్రతలేమి అన్నీ ఉన్నాయి.

ఇది ఓ మానసిక విపత్తు. ఈ తరహా సంఘటనలు నేడు మన సమాజం లో మామూలైపోతున్నాయంటే అది ప్రమాద సంకేతం. తల్లిదండ్రులు తమ పిల్లలపై చూపే ప్రేమ మరొ రూపంలో ఒత్తిడి, భయం, నిరాశగా మారిపోతోంది.

*** Parental Projection(తల్లిదండ్రుల స్వప్నాలు పిల్లల మీద వేసుకోవడం)**
తల్లిదండ్రులు తమ కోరికలను పిల్లల మీద ప్రాజెక్ట్ చేస్తారు.
తాము సాధించలేదని %-% "నా పిల్లా, పిల్లాడు కనీసం డాక్టర్ కావాలి" అనే ఒత్తిడితో పిల్లలను తొక్కేస్తుంటారు. ఈ తీవ్రమైన ఆశలు పిల్లల్లో భయాన్ని, మూడ్ డిసార్డర్స్ (%ూఅఇఅవ్ఎ, ఐవజూతీవంంఅశీఅ%) ను పెంచుతాయి.



*** Social Comparison** (సమాజంతో పోలికలు)
"పక్కింటి అమ్మాయి ఎంత బాగా చదువుతుందో చూడూ.. నీకేం బుద్ధి లేదు..మొద్దువి ు ఈ మాటలు పిల్లలకు శారీరకంగా.. మానసికంగా దెబ్బలే. ఇది **low self-worth, inferiority complex** ను పెంచుతుంది.



*** Authoritarian Parenting (కఠినమైన తల్లి దండ్రులు)**
తల్లిదండ్రులు పిల్లల్ని ప్రేమతో కాకుండా భయంతో పెంచాలనుకుంటే %-% అప్పుడు పిల్లలు "అమ్మనాన్నలు నన్ను ప్రేమించరు" అనే భావనలో ఎదుగుతారు.
ఇది "Attachment Issues 'కు దారితీస్తుంది – తద్వారా పెద్దయ్యాక సంబంధాల్లో సమస్యలు వస్తాయి.
* Mental Health Ignorance (మానసిక ఆరోగ్యాన్ని పట్టించుకోకపోవడం)
తల్లి చదవమని పిల్లలను శాపించడంతో పాటు తనపై అసంతృప్తిని పెంచుకొని%౅% చివరికి జీవితం ముగించుకుంది. ఇది తీవ్రమైన డిప్రెషన్ కు సంకేతం. కానీ, మన సమాజంలో ఓ తల్లి బాధపడితే అది భక్తి, త్యాగం, బాధ్యతగా చూసే కంటే ఆమె మనసులో వేదనని ఎవరూ అర్థం చేసుకోరు.

**దీని పరిష్కార మార్గాలు**

**- Positive Reinforcement**
పిల్లలు చిన్న చిన్న విజయాలకే మెచ్చుకోవాలి. "నీవు ఇది చాలా బాగా రాసావ్, భలే చెప్పావు ..అంటే చాలు అది పిల్లల్ని ప్రోత్సహిస్తుంది. సంతోషాన్ని ఇస్తుంది.

**-Avoid Comparisons**
చేతికి వున్న వేళ్ళు అన్నీ ఒకేలా ఉండవు. అలాగే పిల్లలు అందరూ ఒకేలా ఉండరు."నువ్వు నీలా ఉండు, నీలో ప్రత్యేకత ఉంది" అనే దృక్పథం అవసరం.

**- Parent Counselin**
తల్లిదండ్రులకు మానసిక ఆరోగ్యం పై అవగాహన ఉండాలి. పిల్లలపై ఒత్తిడి పెట్టడం వల్ల వారి మీదే కాదు, తమపైనే తమకే నమ్మకం కోల్పోతారు.

**- School Involvement**
ప్రతి స్కూల్లో సైకాలజిస్ట్ ఉండాలి. తల్లిదండ్రులకు తరచూ వర్క్‌షాప్స్ నిర్వహించాలి. సైకాలజిస్ట్ సహకారంతో పేరెంటింగ్ స్కిల్స్ నేర్పాలి.
ఒక చిన్నారి హోంవర్క్ చేయలేదని గట్టిగా కొట్టి, తిట్టిన తల్లి – ఎదుటివారి చూపులకే ఎక్కువ విలువ ఇస్తోంది.
ఒక తల్లి తన పిల్లలు చదవకపోతే జీవితం మీద ఆశ వదిలేసింది.ఇది ప్రేమ కాదండి... ఇది అనవసరమైన మానసిక ఒత్తిడిలోంచి వచ్చిన భ్రమ.
తల్లిదండ్రులు ప్రేమను ఒత్తిడిగా చూపకండి.



పిల్లల్ని చదవనివ్వండి... ఎదగనివ్వండి... కనిపించని ఒత్తిడితో తొక్కకండి.

**డా.హిప్నో పద్మా కమలాకర్**
**కౌన్సెలింగ్ సైకో థెరపిస్ట్, హిప్నో థెరపిస్ట్**
**, 9390044031**

# మొహమాటం,బిడియం విడనాడి విద్యార్థులు లక్ష్యం వైపు సాగాలి

– ప్రముఖ నవలా రచయిత,దర్శకుడు యండమూరి వీరేంద్రనాథ్ సూచనలు – మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో ఉత్తేజపూరిత ప్రసంగం



**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీని ప్రముఖ భారతీయ నవలా రచయిత మరియు స్క్రీన్ రైటర్,దర్శకుడు యండమూరి వీరేంద్రనాథ్ మంగళవారం సందర్శించి విద్యార్థులను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉదేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఏ విషయంలోను మొహమాటం పడకూడదన్నారు. మొహమాటం పడటం చేస్తే మనం జీవితాంతము ప్రతి విషయంలోను మొహమాటంగా ఉండాల్సి వస్తుందన్నారు. ప్రతి విద్యార్థి వేదిక భయం లేకుండా ఉండాలిఅని ,ధైర్యంగా మనం వేదికపై మాట్లాడగలిగితే మనం ధైర్యంగా ప్రతి ఒక్కరిని ఎదురుకోగలమన్నారు.అవకాశం వచ్చినప్పుడు ప్రతి విద్యార్థి వేదికను ఉపయోగించుకోవాలన్నారుఅద్భుతమైన మన జ్ఞాపకశక్తిని ఎలా పెంచుకోవాలో ఆయన వివరించారు.ప్రతి ఒక్కరికి అంతర్నిర్మిత శక్తి ఉంటుంది,దానిని ఉపయోగించుకోవాలన్నారు.విద్యార్థులకు ఉదాహారణలతో వారి జ్ఞాపక శక్తిని పరీక్షించి వారి ఆలోచనలో విధానాలు ఎలా ఉండాలో వివరించారు.ప్రతి ఒక్కరు ముందు తమను తాము ఒక గోల్ వేసుకొని ఉండాలి,ఒంటరిగా ఉన్నపుడు మన ఆలోచన విధానాలను మనకు మన మీద ప్రేమ ఉండాలన్నారు.ప్రతి ఒక్కరు నవ్వుతూ ఉండాలని,మన జీవితాన్ని నవ్వుతూనే పూలబాట వేసుకోవాలని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరికి ఇంటర్నల్ మేక్అప్ మరియు ఎక్స్టర్నల్ మేక్ అప్ లు ఉంటాయని,ఎక్స్టర్నల్ మేక్అప్ లో మనం వేసే డ్రెస్,మనం మాట్లాడే తీరు,మనం నడుచుకునే విధానం ఇవన్నీ ఎక్స్టర్నల్ మేక్అప్ లో ఉంటాయని,ఇంటర్నల్ మేక్అప్ లో న్యూనత సంక్లిష్టత (ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్) చాలా ముఖ్యం,దానిని మరిచిపోతే తప్ప మనం ఒత్తిడికి లోనవకుండా ఉండగలమన్నారు.నల్లగా ఉన్నాను,పొట్టిగా ఉన్నాను,జుట్టు లేదు, వాడు అందంగా ఉన్నాడు,నేను లేను ఇలాంటివి వదిలేసి ఆ కాంప్లెక్సిటీని పాజిటివుగా మార్చుకోవాల న్నారు. నువ్వు ఎన్ని ఆపరేషన్స్ చేయించుకున్న ఐశ్వర్యరాయ్ కాలేవని,అలా కావాలంటే అదృష్టం ఉండాలని,మదర్ థెరిసా కావాలంటే ఇవి ఏవి అవసరం లేదు మంచి మనసు ఉంటే చాలన్నారు.కష్టపడకుండా ఇష్టపడి చదవాల న్నారు.ఎంతో మంది కష్టపడిపైకి రారా అంటారు.కానీ వారికీ కష్టపడటం అనేది తెలియదు. కావున ఇష్టపడి చదవండిపైకి వస్తారన్నారు.పరీక్షకు చదవకు నువ్వుపైకి రావడానికి చదువు అన్నారు.ప్రతి ఒక్కరు మీ బుద్ధి మనసును నిలకడగా ఉంచుకోవాలన్నారు.ప్రతి ఒక్కరికి టైం మేనేజిమెంట్ చాలా ముఖ్యమన్నారు.విద్యార్థులు భద్దకంగా ఉండకూడద న్నారు. ప్రతి ఒక్కరు కమ్యూనికేషన్ ను పెంపొందిచు కోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఉన్నతస్థాయికి రావాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నారు.విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో–ఛాన్సలర్ ఎన్.ద్వారకానాథ్,వైస్ చాన్సుల్లర్ (ఇంచార్జి) డాక్టర్ సి.యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రపంచ శాంతి కొరకు మానవతా శాంతి ర్యాలీ

శాంతియుతంగా మానవహారం నిర్వహించిన విద్యార్థులు



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి, మానవతా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ శాంతి కొరకు శాంతిరాలిని మంగళవారం, నిర్వహించడం జరిగింది. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఇంచార్జ్ దుర్గరాజు, పర్యవేక్షణలో పాఠశాల నుండి విద్యార్థులతో మానవత సభ్యులు జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి, ప్రపంచ శాంతి కొరకు ఐదు నిమిషాలు మౌనం పాండించడం జరిగింది. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ సహకార అధ్యక్షులు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, అధ్యక్షులు తిరుమల విశ్వనాథం, చైర్మన్ సాయిరాం, కార్యదర్శి ముని రావు, ట్రెజరర్ సుబ్రహ్మణ్యం రెడ్డి,అడ్వైజర్ బోర్డు సభ్యులు తురక రంగారెడ్డి, జనార్దన్ రావు, సభ్యులు కామాటం వెంకటేశ్వర్లుగారు (అన్నయ్య )కావేరి చంద్రగారు, రచయిత నేపథ్య గాయకుడు పెంచల్ దాస్,శివ,లుఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ శాంతికోసంమానవతరాష్ట్రవ్యాప్తంగాఈ కార్యక్రమానికి శ్రీకారం మానవతా లక్ష్యం ప్రతి మనిషిలోనూ మానవత్వం వెల్లువెరివియాలని మానవసేవే మాధవ సేవ అని సాటి మనిషికి సహకారం అందించి మానవత్వం చాటుకోవడమే మానవతా లక్ష్యం ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయులు, మానవతా సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




# జగన్ మోహన్ రెడ్డిని కలసిన చిట్వేలి వైసిపినాయకులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర మాజీముఖ్యమంత్రి, వైఎస్ఆర్‌సిపీ అధ్యక్షులు వై ఎస్. జగన్ మోహన్ రెడ్డి ని చిట్వేలి మండల నాయకులు మంగళవారం ,రాజంపేట, హెలిపాడ్ వద్ద మర్యాద్దపూర్వకంగా కలిశారు.రైల్వే కోడూరు మాజీ ఎమ్మెల్యే కోరముట్ల. శ్రీనివాసులు, చిట్వేలిమండల కన్వీనర్ చెవ్వు. శ్రీనివాసులు రెడ్డి, వై ఎస్ ఆర్ సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మలిశెట్టి.వెంకటరమణ, లింగం. లక్ష్మీకర్, సుబ్బరాయుడు, తదితరులు కలిశారు. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి. అమరనాథ్ రెడ్డి ,సోదరుని కుమారుడు వివాహ రిసెప్షెన్ కు హాజరైవదూ వరులనుఆశీర్వధించిన జగన్ మోహనరెడ్డి ని ఆకేపాడు హెలిపాడ్ వద్ద కలిశారు. రాష్ట్ర అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, అందరితో ఆప్యాయంగా పలకరించి విషయాలను అడిగి తెలుసుకున్నారు, రాబోయే రాజులు మనవేనని ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై స్పందిస్తూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా నేతివారిపల్లి శివారెడ్డి, మహారాజపురంప్రభాకర్,చెర్లోపల్లివెంకటయ్యలు తదితరులు పాల్గొన్నారు.

# కరువు గడ్డకు కృష్ణమ్మకు జలాలు...

రైతు కళ్లల్లో ఆనందమే చంద్రబాబు ధ్యేయం – దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



**పెద్దతిప్పసముద్రం,మేజర్ న్యూస్ :** పెద్దతిప్పసముద్రం మండలంలో మంగళవారం హంద్రీ నీవా పంపు హౌస్ 11 ద్వారా సాగునీటిని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్రరెడ్డి నీటిని విడుదల చేసి జలహారతి ఇచ్చారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతు కళ్ళల్లో ఆనందమే మన నాయకుడు చంద్రబాబు నాయుడు ధ్యేయం అని, కరువుకు మారు పేరుగా నిలుస్తున్న తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని హంద్రీ–నీవా జలాలతో సస్యశ్యామలం చేసి కోనసీమగా మార్చబోతున్నామని అన్నారు.హంద్రీ–నీవా కాలువ పనులు పూర్తిచేసి నియోజకవర్గంలో కాలువ జలాలను పారిస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని సీఎం చంద్రబాబు సహకారంతో, మీ అందరి ఆశీర్వాద బలంతో నెరవేర్చానని అన్నారు. అంతే కాకుండా వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను తెచ్చి నియోజకవర్గ నిరుద్యోగ యువతకు, రైతన్నలకు అండగా నిలబడతానన్నారు.తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవాలన్న సంకల్పంతోనే రాజకీయాల్లోకివచ్చాననిఎవరికిఏ సమస్య వచ్చినాఅండగా నేనున్నానన్నారు. నా సంకల్పానికి.. మీ అందరి ఆశీస్సులు ఉన్నాయని దాసరిపల్లి జయ చంద్రరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గజనసేనఇన్చార్జ్‌పోతులసాయినాథ్, హంద్రీ నీవా ఈ ఈ నీలకంఠ రెడ్డి, డిఈ వెంకట ప్రతాప్, ఏఈలు వంశీ, ఆంజనేయులు కూటమి నాయకులు సురేంద్రనాయుడు,సర్పంచ్‌శంకర, దాదం లోకనాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్లు నరసింహులు, రియాసత్, సూరి, కిట్టన్న, రాము, సాయి, సీనా, రామచంద్ర, వెంకటరమణ, చిన్న, సికిందర్, మస్తాన్, శంకర, దేవేంద్ర, ప్రత్యూష, సూరి,గణేష్ పాల్గొన్నారు.



# పెన్షన్ల తొలగింపుపై అభివృద్ధి అధికారితో సమీక్ష

**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జయశ్రీని పుల్లంపేట విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘం అధ్యక్షులు మల్లు సుబ్బ నరసారెడ్డి మరియు ఉపాధ్యక్షుడు వాహిద్ కలవడం జరిగింది. మండలంలో నోటీసులు అందినటువంటి ప్రతిభావంతుల వివరాలను సేకరించి మండల అభివృద్ధి అధికారి ద్వారా పునః పరిశీలనకు మరల పంపించాలని ఏ ఒక్కరికి అన్యాయం జరగకూడదని తమరి ద్వారా విన్నవించుకొనుచున్నాను. మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారి సచివాలయ పరిధిలో నోటీసులు అందిన వారి వివరాలను సేకరించి పునః పరిశీలనకు ప్రభుత్వానికి వివరాలను అందించడం జరుగుతుందని ప్రభుత్వం మరలా నిర్ణయించిన తేదీని వారి తెలియజేసి వారికి మరల పెన్షన్ అందించేందుకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని అభివృద్ధి అధికారి జయశ్రీ తెలియజేయడం జరిగింది.



# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన నిస్సార్ అహ్మద్

ఎలా ఉన్నారు అన్నా అంటూ వైసీపీ సమన్వయకర్తకు ఆత్మీయ పలకరింపు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా,రాజంపేటకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు.మంగళవారం రాజంపేట మండలం,బాలిరెడ్డి గారిపల్లిలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డికి నిస్సార్ అహమ్మద్ స్వాగతం పలికారు.ఆకేపాటి ఎస్టేట్‌లో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు,రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమరనాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి చిన్న కుమారుడు ఆకేపాటి సాయి అనురాగ్ రెడ్డి,వర దీక్షితా రెడ్డి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి జగన్మోహన్ రెడ్డి హాజరైన సందర్భంగా నిస్సార్ అహమ్మద్ కలవడం జరిగింది.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ ప్రజలతో మమేకమై అధినాయకత్వం పిలుపు మేరకు చేపట్టిన పార్టీ కార్యక్రమాలపై ప్రత్యేకంగా అభినందించారు.ఇలాగే పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తూ వైసీపీ శ్రేణుల్లోనూతన ఉత్సాహాన్ని నింపాలని మాజీ సీఎం సూచించినట్లు తెలిపారు.

# శ్రీ నిధి ద్వారా రుణం పొంది సకాలంలో చెల్లించండి

ఏపీఎం గంగాధర్

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్** : తంబళ్లపల్లె మండలం లోని ఐకెపి మహిళ సంఘ సభ్యులు మెగా రుణ మేలాలో రుణ సౌకర్యం పొంది సకాలంలో చెల్లించి భవిష్యత్తులో ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఏపీఎం గంగాధర్ సూచించారు. మంగళవారం ఐకెపి కార్యాలయంలో జరిగిన రుణ మేలాలో ఇండియన్ బ్యాంక్, శ్రీనిధి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని 22 సంఘాలకు రూ3.20 కోట్ల రుణ సౌకర్యం అందించినట్లు చెప్పారు. అదేవిధంగా పి యం జి ఎస్ వై, పథకం లో ఐదు మంది సభ్యులకు 35 శాతం సబ్సిడీతో రుణ సౌకర్యం అందిస్తున్నట్టు చెప్పారు. శ్రీనిధి మ్యాజి యం మాట్లాడుతూ 20 25-26 ఆర్థిక ఏడాదికి శ్రీనిధి నుండి మహిళా సంఘాలకు రూ7.04 కోట్ల రుణాలు అందివ్వడానికి ముందుకు వచ్చినట్లు చెప్పారు. ఇప్పటికే 96 లక్షలు రుణ సౌకర్యం అందించామని ఆసక్తిగల సంఘ సభ్యులు శ్రీనిధి ద్వారా రుణం పొంది సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోసువారి పల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజర్ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ సంతోష్ కుమార్, శ్రీనిధి మేనేజర్ అమరావతి, సి సి లు కత్తి నరసింహులు, రమణ, ఆదిలక్ష్మి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మమ్మ, సంఘమిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# చౌక ధర దుకాణాన్ని,మండల స్థాయి స్టాక్ గోడౌన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాజంపేట ,మేజర్ న్యూస్** : రాజంపేట మండలం మన్నూరు గ్రామంలోని లోని చౌక ధర దుకాణాన్ని (షాప్ నెంబర్: 1139011) జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్తకలెక్టర్ దుకాణ సిబ్బందిని వివిధ విషయాలు అడిగి తగు సూచనలు చేశారు.అనంతరం సంయుక్త కలెక్టర్ రాజంపేటలోని మండల స్థాయి స్టాకు గొడవను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్, స్టాక్ గోడౌన్ కు సంబంధించిన రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం గోడౌన్ లోని నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించి తగు సూచనలు చేశారు. అనంతరం రాజంపేట మండలం మున్నూరు గ్రామానికి సంబంధించిన సర్వే నెంబరు 405 మరియు సర్వే నెంబరు 486 లను పరిశీలించి తాసిల్దార్ కు తగు సూచనలు చేశారు. అనంతరం రాజంపేట మండలం కూచి వారి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మింపబడుతున్న రెవెన్యూ పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ పనులను ఆకస్మిక తనిఖీ చేసి తాసిల్దార్‌కు తగు సూచనలు చేశారు. ఈ తనిఖీ లోరాజంపేటసబ్‌కలెక్టర్‌భావన రాజంపేట తాసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**ములకలచెరువు, మేజర్‌న్యూస్** : ములకలచెరువు టీడీపీ కార్యాలయంలో మంగళవారం తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం చెందిన పలువురు అనారోగ్యానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి నారా చంద్రబాబు నాయుడు కుటుంబంలో పెద్ద కొడుకుగా ఆదుకుంటాననిమాటఇచ్చిన ప్రకారం తంబళ్లపల్లె నియోజకవర్గంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం రిలీఫ్ 31 చెక్కులు 26,70,000/-లక్షలు రూపాయలు ఆసుపత్రి ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందజేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఎర్రగుడి సురేష్,త్యాగరాజు,మస్తాన్‌రెడ్డి,ప్రసాద్‌రెడ్డి,కెవిరమణ,జనార్దన్ రెడ్డి, శీనా, శివరాంరెడ్డి,ఫజ్జులు,రెడ్డెప్ప,రమణ మూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేదలకు అన్నదానం చేయడంలో ఉన్న తృప్తి మరెందులోనూ లేదు

డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** రాయచోటి మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను మంగళవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు 05 రూపాయలకే భోజనం అందించాలనే సదుద్దేశంతో అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్... ఈ అన్నా క్యాంటీన్లకు సహకారం అందిస్తూ పేదలకు ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తోందన్నారు. ఈ ట్రస్టు ద్వారా రాయచోటి లోని రెండు అన్నా క్యాంటీన్ కు ప్రతినెల దాదాపు 3 లక్షల రూపాయలు సహకారం అందిస్తూ పేదలకు ఉచితంగా అన్నదానం చేస్తోందన్నారు. పేదలకు ఉచితంగా అన్నదానం చేయడంలో ఉన్న సంతృప్తి మరెందులోనూ కలగదని ఈ సందర్భంగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మార్కెట్ కమిటీ చైర్మన్ అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచులు జిలాని భాష, బాబు రెడ్డి టిడిపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి,కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సమాచార హక్కు చట్టంపై ర్యాలీ

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి పట్టణంలో సహకార శాఖకు సంబంధించిన ఉద్యోగుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది జిల్లా సహకార కేంద్ర బ్యాంకు రాయచోటి ఉద్యోగులు సమాచార హక్కు చట్టంపై మంగళవారం నాడు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగారాయచోటిసబ్ డివిజనల్ కోఆపరేటివ్ అధికారి ఎస్ఎండి హబీబుల్లా మాట్లాడుతూ రాష్ట్ర సమాచార ముఖ్య కమిషనర్ సహకార సంఘాల కమిషనర్ మరియు రిజిస్టర్ వారికి ఆదేశాల మేరకు జిల్లా సహకార అధికారి గురు ప్రకాష్ రావు సూచనల మేరకు తాము సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించుటకు తమ వంతుగా ర్యాలీ నిర్వహిస్తున్నామని ప్రజలందరికీ ప్రభుత్వ సంస్థలలో మరియు కార్యాలయంలో ఏం జరుగుతుందో తెలుసుకునే హక్కు ఈ చట్టం కల్పించిందని ప్రభుత్వ ఉద్యోగులు జవాబుదారీగా ఉండి ఈ చట్టం కింద దరఖాస్తు చేసుకున్న పౌరులకు సమాచారం పరిమితులకు లోబడి ఇవ్వాల్సి ఉంటుందనితెలిపారు.ప్రజలు కోరిన సమాచారము ఇచ్చినప్పుడే ప్రభుత్వ సంస్థలు కార్యాలయాలు పారదర్శకంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు. అందువల్ల అధికారులలో జవాబుదారీతనం పెరుగుతుందని అవినీతి అక్రమాలు లేని సమాజం సమాచార హక్కు చట్టానికి నిబద్ధతికి అమలు పరిచినప్పుడు సాధ్యమవుతుందని తెలిపారు. అందువల్లే భారత ప్రభుత్వము సమాచార హక్కు చట్టం 2005 రూపొందించిందని ప్రజలందరూ ఈ చట్టంపై అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు మట్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందుఅన్నమయ్య జిల్లా సహకార శాఖ ఉద్యోగులు సహకార సంఘాల సిబ్బంది రాయచోటి డిసిసి బ్యాంకు సిబ్బంది సమావేశం నిర్వహించి సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కల్పించడంజరిగిందనితెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్యామ్ ప్రకాష్, డిసిఏఓ ఆఫీస్‌సూపరిండెంట్ కొండా రెడ్డి,సంపత్ ఆడిటర్లు సురేష్ బాబు , ఇష్రత్, ప్రకాష్ ,రఘునాథ రెడ్డి బ్యాంక్ చీఫ్ మేనేజర్ గంగాదర్ సబ్ డివిజన్ పరిధిలోని సొసైటీ సీఈఓ లు పాల్గొన్నారు.



# ఫోటోగ్రఫీలో బి.టి.కళాశాల విద్యార్థికి ద్వితీయ బహుమతి

– అభినందించిన ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీదేవి

**మదనపల్లె,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా,మదనపల్లె పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల డిఆర్సి మీట్ మంగళవారం పీలేరులోని సంజయ్ గాంధీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగింది.అక్కడ నిర్వహించిన జిల్లా స్థాయి కళాశాలల ఫోటోగ్రఫీ పోటీలలో మదనపల్లె బీసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఎస్సీ (బోటని) చదువుతున్న విద్యార్థి ఎం.మధుసూదన్ ద్వితీయ బహుమతి సాధించాడు.కళాశాల నుండి విద్యార్థులను తీసుకొని పీలేరుకు వెళ్లిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీదేవి సమక్షంలో ఐడి కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యం.సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా మధుసూదన్ బహుమతిని అందుకున్నాడు.మధుసూదన్ ను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్థులందరూ కూడా ఆయా పోటీలలో కళాశాలకు ప్రాతినిధ్యం వహించి విజయం సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ప్రిన్సిపాల్ శ్రీదేవి ఆకాంక్షించారు.అదేవిధంగా బహుమతి సాధించిన విద్యార్థినిని తోటి విద్యార్థులు,అధ్యాపకులు అభినందించారు.



సూర్య
www.suryaa.com
బుధవారం
20 ఆగస్టు 2025

## ఏపీఎస్ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించండి

– నాగూర్ వలికి డి.పి.టి.ఓ రాము సూచనలు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధికి బాటలు వేయాలని మదనపల్లె ఆర్టీసీ–1,2 డిపోల ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాగూర్ వలి (షో ఆప్ శీనా)కి అన్నమయ్య,చిత్తూరు జిల్లాల డిపిటిఓరాముసూచించారు.మంగళవారంచిత్తూరుడి.పి.టి.ఓ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గిరీష్ కుమార్,ఎంప్లాయిస్ యూనియన్ నాయకులతోపాటు డి.పి.టి.ఓ రాముని నాగూర్ వలి మర్యాదపూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా ఆయనకి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ రాము ఎంతో సమర్ధవంతమైన అధికారి అని,రెండు జిల్లాల్లో ఆర్టీసీని ఆయన అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారని కొనియాడారు.డిపోలను అభివృద్ధి చేయడానికి ఆయన సూచనలు,సలహాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు ఆనందంగా ఉన్నారని తెలిపారు.త్వరలోనే రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మంత్రి రాంప్రసాద్ రెడ్డిని మదనపల్లికి ఆహ్వానించామని,డి.పి.టి.ఓని సైతం మదనపల్లె పర్యటనకి రావాలని కోరామన్నారు.కలిసికట్టుగా పనిచేసి ఆర్టీసీ అభ్యున్నతికి కృషిచేద్దామని డి.పి.టి.ఓ సూచించినట్లు నాగూర్ వలి వెల్లడించారు.

## డిప్యూటీ డిఇఓగా ఎల్ నాగయ్య



**నందలూరు మేజర్ న్యూస్:** నందలూరు మండల విద్యాశాఖ అధికారి 1 గా లోని చేస్తున్న నాగయ్యను డిప్యూటీ జిల్లా విద్యాశాఖ అధికారి అదనపు భాద్యతలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మంగళ వారం నాడు అన్నమయ్య జిల్లా లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం నడు భాద్యతలు స్వీకరించడం జరిగింది. మండల లో తనదైన విద్యా శాఖ నందు తనదైన శైలిలో మార్పులు చేసి ఉపాద్యాయుల చేత పని చేయించకోవడంలో సఫలం ఆయదని చెప్పవచ్చు. పదవ తరగతి ఫలితాల నందు ప్రవేటు పాఠశాల కు దీటుగా ప్రభుత్వ పాఠశాల నందు మెరుగైనఫలితాలురావడానికికృషిచేశారు. ఉపాధ్యాయుల కు అందుబాటులో ఉంటూమండల పరిధిలోని అన్ని పాఠశాల లను తనిఖీలు నిర్వహిస్తూ వారికి అవసరం అయిన వాటిని సమకూర్చడం లో ఆయన ముందు ఉండేవారు.

## శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు ప్రత్యేక కృషి

– మదనపల్లె టూ టౌన్ సిఐ రాజారెడ్డి వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు అధిక ప్రాధాన్యతని స్తామని టూటౌన్ సిఐ రాజారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక టూటౌన్ పోలీస్ స్టేషన్ నందు ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లి పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ మరియు జనాభాను దృష్టిలో ఉంచుకుని,శాంతి భద్రతల పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.పట్టణలో అపరిచితులు సంచారం,అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నసమాచారంఅందించాలనికోరారు.అలాగేపురప్రజల పోలీసులకు స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందిస్తూ,ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.పోలీసులకు స్నేహపూర్వక వాతావరణంలో సేవలు అందిస్తూ,ప్రజలకుఅందుబాటులోఉంటామనిపేర్కొన్నారు.అదేవిధంగా సైబర్ నేరాలు,ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తం ఉండాలని సూచించారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఐడిబిఐ బ్యాంక్ సహకారం

– సిఎస్ఆర్ నిధులతో 5 పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని సిటియం రోడ్డు నందు గల ఐడిబిఐ బ్యాంక్ సిఎస్ఆర్ (కార్పొరేట్ సోసియల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో 5 ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లను మంగళవారం స్థానిక అవెన్యూ రోడ్డులోని హెూప్ హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమంలో అందించారు.ఈ సందర్భంగా ఆ బ్యాంక్ రీజినల్ ఆపరేషన్స్ మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు టెక్నాలజీని ఉపయోగించుకు నేందుకు తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్లను అందించడం జరిగిందన్నారు.అనంతరం మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ బ్యాంక్ వ్యాపార దృక్పథంతోనే కాకుండా సేవా రంగంలో కూడా ముందుంటుందన్నాని, అందులో భాగంగాప్రభుత్వపాఠశాలనుబలోపేతం చేసేందుకు తమ సంస్థ ఆదేశాల ప్రకారం అమ్మచెరువు మిట్ట మునిసిపల్ హైస్కూల్,వాల్మీకి నగర్ మునిసిపల్ హైస్కూల్, చీకిలబైలు జెడ్పీ హైస్కూల్, పెంచుపాడు జెడ్పీ స్కూల్,హెూప్ హైస్కూల్ పాఠశాలలకు 1.75 లక్షల రూపాయల విలువైన కంప్యూటర్లనుఅందించామన్నారు.అనంతరం యంఈఓ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అవరమైన అన్ని సౌకర్యాలు క్షల్పి స్తున్న విద్యార్థులు వాటిని అందిపుచ్చుకుని బాగా చదివి ఉన్నత శిఖరాలనుచేరుకోవాలన్నారు.కార్యక్రమంలో పాఠశాలప్రదానోపాద్యాయులుశ్రీనివాసులు, అశోక్, హరినాథ్‌రెడ్డి,మోహన్ నాయుడు,కరస్పాం డెంట్ డేవిడ్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## పి–ఫోర్ విధానంతో ప్రభుత్వ బడులకి మహర్ధశ

రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె వెంకటేష్ – విద్యాసామాగ్రి వితరణ చేసిన ఎన్నారై రాటకొండ శ్రావణి



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** నిమ్మనపల్లి మండలం,రాచవేటివారిపల్లి గ్రామంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పి–ఫోర్ విధానంలో భాగంగా మంగళవారం ఎన్నారై రాటకొండ శ్రావణి పాఠశాలలోని పిల్లలకి పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు,రైటింగ్ ప్యాడ్లను గ్రామ పంచాయతీ సర్పంచ్ మధు ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యకమానికి ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు బంగారు కుటుంబాలని చేరువచేయడానికి ప్రభుత్వం తీసుకు వచ్చిన పి–ఫోర్ కార్యక్రమం ద్వారా పేదలకు అవసరమైన వాటిని సమకూర్చి అభివృద్ధి చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఇందులో భాగంగా ముందుకు వచ్చిన ఎన్నారై రాటకొండ శ్రావణికి అభినందనలు తెలిపారు.ఆమె స్ఫూర్తితో మరింతమందిదాతలుపి–4విధానంలో భాగస్వాములుకావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, వీంభద్ర,కొండ వేణుగోపాల్, శివకృష్ణ,పిల్లి రవిలు పాల్గొన్నారు.అదే విధంగా గుండ్లబురుజు స్కూల్ నందు జరిగిన కార్య క్రమానికి ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బొంతవారిపల్లి,దిగువ మాచిరెడ్డిగారి పల్లి,ఎగుమాచిరెడ్డి గారి పల్లి, పాఠశాలల్లోను పంపిణీ చేశారు.

## రాజంపేట డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి వినతి

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్‌లో జరుగుతున్న అవకతవకల పై, సోమవారం ఉద్యాన కళాశాలలో చదువుతున్న విద్యార్థి కే.అభిషేక్ బస్ పాస్ రెన్యూవల్ విషయం నిర్వాహకుడు కిషోర్ దురుసు ప్రవర్తన విచారణ జరిపించాలని రాజంపేట విచ్చేసిన జిల్లా జిల్లా కలెక్టర్ ని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట పట్టణంలోని అన్నమయ్య బస్ డిపో ఏపీఎస్ఆర్టీసీ ఆవరణంలో అనేక లోటు పాట్లు ఉన్నట్టు ప్రచారంలో ఉందని అందులో ముఖ్యంగా ఏపీఎస్ఆర్టీసీ పార్సెల్ కొరియర్ సెంటర్లో విద్యార్థుల పాఠశాల కళాశాలలకు వెళ్ళటకు సహాయపడుతున్న బస్ పాస్ రెన్యువల్ పై అధిక వసూళ్లకు పాల్పడుతున్నప్పటికీ ఈ విషయాన్ని గతంలో కూడా డిపో మేనేజర్‌కి తెలియపరచినప్పటికీ చర్యలు కనిపించలేదు అని జిల్లా కలెక్టర్‌కి తెలియజేశారు. బస్ పాస్ కోసం లేదా బస్ పాస్ రెన్యూవల్ కోసం వచ్చిన విద్యార్థుల నుంచి దాదాపుగా 50 రూపాయల పైబడి అధికంగా వసూలు చేస్తున్నారని, దీనికి సహకరిస్తున్న డిపో మేనేజర్ ఎం రమణయ్య పై క్రమశిక్షణ చర్యలు కింద సస్పెండ్ చేయాలని వారు కలెక్టర్‌ని కోరారు. బస్ రిజర్వేషన్లు రిజిస్ట్రేషన్స్ సర్వీసులు అన్నీ కూడా ఒక అతనికి ఇవ్వడంతో బస్టాండ్లో తన ఇష్టారాజ్యం అయిపోయిందనివారుతెలిపారు.గత30 సంవత్సరాలుగా అతను అక్కడే ఉంటూ వ్యవహారాలన్నీ తనై నడుపుతున్నాడు అక్కడ ఉన్న డిపో మేనేజర్ నామ మాత్రపుగానే డిపో మేనేజర్‌గా మిగిలిపోయారని వారు తెలియజేశారు.ఇందుకుకలెక్టర్ స్పందిస్తూ ఇప్పటికే విచారణ కమిటీని నియమించాము అని అతి త్వరలనే బాధ్యులపై చెర్యలు తీసుకుంటాము అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్మోహన్ పిడిఎస్‌యు పట్టణ నాయకులు పృథ్వి సాదిక్ వెంకట మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## పెన్నా పేరూరులో ఐవీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించిన జిల్లా పంచాయతీ అధికారి



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఐవిఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా ఒంటిమిట్ట మండలంలోని పెన్న పేరూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులలో చాలా వెనుకబడి ఉన్నది. సదరు గ్రామాన్ని సందర్శించి శానిటేషన్ పనులను జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మి పరిశీలించారు .ఈ కార్యక్రమంలో పెన్న పేరూరు గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని, లేదంటే జబ్బుల బారిన పడతారని ఇంటింటికి తిరిగి ప్రజలకు శుభ్రత పరిశుభ్రత గురించి శానిటేషన్ వలన జరిగే లాభాల గురించి ప్రజలకు వివరించారు.ఎక్కువగా మురికి నీరు ఉన్నటువంటి ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు మురికి నీరు లేకుండా శుభ్రపరుచుకోవాలని,లేదంటే డెంగ్యూ, మలేరియా విషజ్వరాలువచ్చేఅవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజ్యలక్ష్మి ప్రజలను సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి జబ్బులకైనా దూరంగా ఉండవచ్చని అన్నారు. ప్రతి గ్రామానికి మంగళవారం,శుక్రవారంనాడుపంచాయతీ ట్రాక్టర్ చెత్త వేసుకొని పోయేటందుకు వస్తుందని ప్రతి ఒక్కరూ చెత్తను ట్రాక్టర్కు వేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోఈవోపీఆర్‌డికేఎంఆర్‌ప్రసాద్. పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు పని భారం తగ్గించాలి

– ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కుమార్ యాదవ్



**కలికిరి మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయులకు బోధనేతర పనులు, వివిధ రకాల ఆన్లైన్ పనులు పెరిగిపోయాయని, విద్యార్థుల చదువులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని కుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందులో భాగంగా ఎఫ్ ఏ వన్ పరీక్ష విధానం పెద్ద ప్రహసనంగా మారిందని, ఈ పని భారం బోధనకు తీవ్ర ఆటంకం కలిగిస్తోందని, ఈ ఉపయోగం లేని విధానాలని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలు ప్రారంభమై రెండు నెలల కాలం గడిచేలోపే, విద్యార్థుల ప్రవేశాలు, పుస్తకాలు, సమవస్త్రాలు, బూట్లు, బెల్టులు, బ్యాగులు పంపిణీలు చేసి వాటికి పిల్లల చేత, తల్లిదండ్రుల చేత బయోమెట్రిక్ వేయించడం, మెగాపేరెంట్స్ మీటింగ్ జరపడము, వాటిని ఆన్లైన్ చేయడము, యోగా డే నిర్వహించడం వాటిని ఆన్లైన్లో ఉంచడము వంటి పనులతో బోధనకు తీవ్ర అంతరాయం కలిగిందని పేర్కొన్నారు. ఎంతో ఉన్నత ఉద్దేశంతో మోడల్ స్కూల్ లను ఏర్పాటుచేసి, ఉపాధ్యాయుల చిత్తశుద్ధి తో కూడిన కృషితో విద్యార్థుల సంఖ్య బాగా పెరిగిన తరుణంలో, ఉన్న సిలబస్ను పూర్తి చేయడమే కష్టంగా మారుతున్న సందర్భంలో ఎఫ్ ఏ వన్ పరీక్ష నిర్వహించడం , వాటి మార్కులు నమోదు చేసే విధానం గురువులకు తీవ్ర పనిభారాన్ని పెంచేలా రూపొందించడం భారంగా పరిణమించాయని, విద్యార్థులు కు తీవ్ర నష్టం కలిగిస్తుందని ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయులునిరసిస్తున్నవాస్తవాన్ని గ్రహించాలని కుమార్ యాదవ్ సూచించారు. విద్యార్థులుకు మేలుకూర్చేఆలోచనుంటేఉపాధ్యాయులకు రకరకాల పనిభారం కల్పించడం వలన లాభమా, నష్టమా గుర్తించాలన్నారు. అపుడపుడే బడిగడప తొక్కుతున్న ప్రాథమిక స్థాయి పిల్లలకు రకరకాల అహ్లాదకర విధానాలతో, వారి స్థాయికి తగ్గట్టు ఎంతో నేర్పుతో, ఓర్పుతో , సమయంతో విద్య నేర్పాల్సిఉన్న కీలక దశలో ఉపాధ్యాయులకుఅలాంటి అవకాశం కల్పించకుండాతద్విరుద్ధంగా ఇతరత్రా పనిభారం మోపడం సబబు కాదన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలను గ్రహించకుండా అసంబద్ధ , అంతరాయపు, పనిభారం పనులను రుద్దితే విద్యాప్రమాణాలు తిరోగమనంలో పడక తప్పవన్నారు. ఈ విషయమై ఆలోచించి అసంబద్ధ విధానాలని మరియు ఆన్లైన్ పనిభారాన్ని పూర్తిగా తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు..

# పిహెచ్సి పెన్షన్లు కట్ -కార్యాలయానికి క్యూ కట్టిన లబ్ధిదారులు..



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలంలో 190 పీహెచ్సీకి సంబంధించిన పెన్షన్లు రద్దు చేసినట్లు లబ్ధిదారులకు నోటీసులు అందాయి. పెన్షన్లు రద్దు అయిన లబ్ధిదారులు మంగళవారం ఎంపీడీవో కార్యాలయానికి క్యూ కట్టారు. అధికారులకు తమ వికలత్వానికి సంబంధించి పర్సంటేజ్ సర్టిఫికెట్ తో పాటు అర్జీలు ఎంపీడీవో థామస్ రాజాకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో థామస్ రాజా మాట్లాడుతూ ప్రభుత్వ విధి విధానాలకు అనుగుణంగా అర్హులైన లబ్ధిదారులు ఉంటే మీ ఫిర్యాదులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం రద్దు చేసిన పెన్షన్లలో కొంతమంది అనర్హులు ఉండగా మరి కొంతమంది పూర్తిస్థాయి అర్హతలు ఉండి అధికారుల ముందు పెన్షన్ కోసం మొరపెట్టుకున్నారు.

# కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారికి 108 చీరలతో అలంకారము

**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు ఆర్యవైశ్య సంఘం సహకారంతో, మహిళా మండలి ఆధ్వర్యంలో మన ఆర్యవైశ్య సమాజము నందు, శ్రావణ బహుళ ద్వాదశి బుధవారం పునర్వసునక్షత్రం పర్వదినమున, శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి 108 చీరలతో అలంకారము జరుగును. రాత్రి 7 గంటలకు సౌందర్యలహరి పారాయణం జరుగును, తదుపరి మంగళహారతులు, ప్రసాద వినియోగం జరుగును. ఈ కార్యక్రమమునకు దాతగా ఉన్న మహిళలకు 21-08-2025 బేస్తవారం ఉదయం 10 గంటల నుండి ఒ డిబియ్యము కార్యక్రమం మొదలవుతుంది , ఆర్యవైశ్య సమాజము నందు జరుగును. కావున రైల్వేకోడూరు ఆర్యవైశ్య మహిళలందరూ హాజరై ఈ కార్యక్రమంలో జయప్రదం చేయగలరని కోరుచున్నాము.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వేకోడూరు: రాఘవరాజుపురం కు చెందిన దార్ల రామచంద్రయ్య కుమార్తె పూజ ,జస్వంత్‌ల వివాహం ఇటీవలే జరగగా అనివార్య కారణాలతో హాజరు కాలేకపోవడంతో ఈరోజు మధ్యాహ్నం వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అర్వీ రమణ, తిప్పన దుర్గయ్య, రెడ్డయ్య, ఎన్నారై భాస్కర్, ఎన్నారై హరి, నర్సింహులు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రిని కలిసిన కొరముట్ల



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్** : మంగళవారం ఉదయం రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి సోదరుని కుమారుడు రిసెప్షన్ కార్యక్రమానికి విచ్చేసిన వైయస్సార్సీపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కలిసారు. స్థానికనియోజకవర్గంలో జరుగుతున్న విషయాలును గురించి మాజీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, కోడూరు ఉపసర్పంచ్ తోట శివ సాయి జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ చంద్ర సర్పంచులు దార్ల చంద్రశేఖర్ ఆనాల చెంగల్రెడ్డి దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు హరికృష్ణా రెడ్డి భారీగా రైల్వే కోడూరు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** వైయస్సార్ సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు ,మాజీ మంత్రివర్యులు ఆర్కే రోజా , ఆదిమూలం సురేష్ , మాజీ జిల్లా జడ్పీ చైర్మన్, సుగవాసి బాలసుబ్రమణ్యం మొదలగు వారు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగిందని తెలిపారు.

# శ్రీ బోయకొండ గంగమ్మ తల్లికి సేవచేసే భాగ్యం కల్పించాలి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : పుంగనూరు నియోజకవర్గం,చౌడేపల్లి మండలం,దిగువపల్లిలో వెలసి ఉన్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా తెలుగుదేశం పార్టీకి చెందిన పాలడుగు రెడ్డెప్ప నాయుడు, ఆయన సతీమణి పాలడుగు సుభాషిని దరఖాస్తు చేశారు. సోమవారం తన స్వగ్రామం నుండి వందమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి శ్రీ బోయకొండ ఆలయానికి చేరుకున్నారు. ఈవో ఏకాంబరంకు రెడ్డెప్ప నాయుడు,సుభాషిని ఇద్దరూ తన నామినేషన్ పత్రాలని అందజేశారు. గత 20 సంవత్సరాలుగా రెడ్డెప్ప నాయుడు తెలుగుదేశం పార్టీ వీరాభిమాని,ముఖ్య కార్యకర్త,నాయకుడిగా కొనసాగుతున్నారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డికి ప్రధాన అనుచరుడిగా గుర్తింపు పొందారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈయనపై అనేక అక్రమ కేసులు, దాడులు జరిగాయి. తెలుగుదేశం పార్టీకి ఎంతో నిజాయితీ,క్రమశిక్షణ గల నాయకుడిగా రెడ్డెప్ప నాయుడుకు శ్రీ బోయకొండ ఆలయ పాలకమండలిలో ప్రాధాన్యతనివ్వాలని టిడిపి నాయకులు,కార్యకర్తలు కోరుతున్నారు.

# ప్రశంసా పత్రం తన బాధ్యతను మరింత పెంచింది

– మదనపల్లి వన్ టౌన్ కానిస్టేబుల్ ఎస్.జమీర్ సాహెబ్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విధుల్లో నిస్వార్థమైన సేవలు అందించినందుకుగాను మదనపల్లి ఒకటో పట్టణ కానిస్టేబుల్ ఎస్.జమీర్ సాహెబ్ ఇటీవల జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. తోటి ఉద్యోగుల సహాకారంతో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఆయనతెలిపారు. ఈప్రశంసాపత్రంతానుఅందుకోవడం వెనుక సిఐ,ఎస్ఐ, తోటి కానిస్టేబుల్స్ ప్రోత్సాహం ఎంతో ఉందని,ఇందుకు వారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానన్నా రు. ఈ ప్రశంసా పత్రం తన బాధ్యతను మరింత పెంచిందని,ముమ్ముందు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై ఉండే జమీర్ సాహెబ్ ను ప్రశంసా పత్రంతో గౌరవించడం శుభ పరిణామమన్నారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి ఆయన భవిష్యత్తులో మరిన్ని ప్రశంసా పత్రాలు,అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు

# వినాయక చవితి మండపాలకు అనుమతి తప్పనిసరి

ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి



**నందలూరుమేజర్‌న్యూస్:** మండలం లోని ప్రజలు, విజయక చవితి ఉత్సవాలు నిర్వహించే వారు ఈ నెల 27.08.2025 వ తేదీ న వినాయక చవితి పండుగ సందర్భంగా తమ గ్రామాల యందు వినాయక విగ్రహాలను పెట్టుకోవాలను కున్న ఆయా గ్రామాల ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు తమ ఆదార్ కార్డు లతో నందలూరు పోలీసు స్టేషన్ కు వచ్చి పేర్లను నమోదు చేసుకోవాలని , అలాగే మైక్ లు, వినాయక చవితి ఉత్సవాలులో జరుగు కార్యక్రమాలు క్లుప్తంగా పూర్తి వివరాలు ఇవ్వాలని అని ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. పోలీస్ సిబ్బంది ఇచ్చే సూచనలు తప్పని సరిగా పాటించాలి అని అన్నారు.

# తిరుమలకు పాదయాత్ర

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** కడప చెన్నై జాతీయ రహదారి సిద్ధవటం మండలంలోని భాకరాపేట గ్రామం నేషనల్ హైవే రోడ్డుపై తిరుమలకు కాలినడకల నడుచుకుంటూ నంద్యాల జిల్లా వాసులు 60 మంది భక్తులు తరలి వెళ్లారు ఈ సందర్భంగా వెంకటరమణ అనే భక్తుడు మంగళవారం మాట్లాడుతూ ఆగస్టు 15న నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామం నుండి కాలినడకన నడుచుకుంటూ తిరుమల పాదయాత్రగా వెళ్తున్నామని దారి పొడువున మాకు ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారని ఆగస్టు 22 శుక్రవారం రోజున తిరుమలకు చేరుకుంటామని తెలిపారు



# వైస్సార్సీపీ నాయకులు పై పోలీసులకు ఫిర్యాదు



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** 2023 ఏడాదిలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి మక్కెన అంకయ్య చౌదరి ని 24 మంది వైకాపా నాయకులు తంబళ్లపల్లె నుండి కిడ్నాప్ చేసి హత్యాయత్నం చేశారని తంబళ్లపల్లె టిడిపి నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, బీసీ నాయకుడు పురుషోత్తం, గోపి దిన్ని వీరాంజనేయులు, కృష్ణమాచారి మక్కెన అంకయ్య చౌదరి పై దాడికి పాల్పడిన 24 మంది వైకాపా నాయకులు తో పాటు మరో 18 మంది వైకాపా నాయకులు పై చర్యలు తీసుకోవాలని మొక్కెన అంకయ్య చౌదరి తరపున ఏఎస్ఐ నరసింహులుకు వినతిపత్రం ఇచ్చారు.

# వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**కలికిరి మేజర్ న్యూస్ :** వినాయక విగ్రహాల ఏర్పాటుకు విగ్రహాలు ఏర్పాటు చేసే గ్రామస్తులు వినాయక కమిటీలు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పోలీసుల అనుమతులు తీసుకోవాలి అని సీఐ అనిల్ కుమార్ స్పష్టం చేశారు. వినాయక విగ్రహాలఏర్పాటుపైపలుసూచనలనుఇచ్చారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేసి ఏదైనా ప్రమాదాలు గలాటాలు జరిగితే విగ్రహ కమిటీపై చర్యలుతీసుకోవడంజరుగుతుందన్నారు. వినాయకవిగ్రహాల వద్దకుమద్యం సేవించిరాకూడదని,వినాయకచవితిపండుగను శాంతియు తంగా ఆనందంగా జరుపుకోవాలని,విగ్రహాల మండపం దగ్గర విద్యుత్ వైర్లు వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా కమిటీ బాధ్యత వహించాలని, కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ వినాయక మండపాల వద్ద రాత్రి సమయంలో అక్కడే నిద్రించాలని అన్నారు. నిమజ్జనంసమయంలోమద్యంసేవించిఊరేగింపులో పాల్గొనరాదని తెలిపారు..



# రాయుల సీమ స్థాయి సభకు డాక్టర్ పసుపులేటి శంకర్‌కు ఆహ్వానం



**నందలూరు మేజర్‌న్యూస్:** కడప జిల్లా ప్రొద్దుటూరులో రాయలసీమ స్థాయిలో ఆగష్టు 20 మరియు 21 తేదీలలో జరిగే శ్రీ సరస్వతి విద్యా పీఠం కడప విభాగ్ స్థాయి జ్ఞాన విజ్ఞాన మేళకు ముఖ్య అతిధిగా శ్రీ సరస్వతి విద్యాపీఠం ఉపాధ్యక్షులు డాక్టర్ పశుపులేటి శంకర్ ను ఆహ్వానించారు. ప్రొద్దుటూరు శ్రీ సరస్వతి విద్యమందిరంఉన్నత పాఠశాల లో జరిగే ఈ కార్యక్రమంలో శిశు వర్గ బాలవర్గ కిషోరవర్గ విద్యార్థుల చేత సామాన్య శాస్త్రవిజ్ఞాన ప్రదర్శనలు ఉంటాయి. గణిత క్విజ్ ఉంటుంది. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మండల విద్యాధికారిణులు సావిత్రమ్మ,. శోభారాణి శ్రీ సరస్వతివిద్యాపీఠం అనంతపురం సమితి ఎగ్జిక్యూటివ్ అధికారి నరసింహులు తదితరులు పాల్గొంటారని పీఠం శిక్షనిక ప్రముఖ్ సంజీవయ్య తెలిపారు

# కార్పొరేట్ పాఠశాలకు దీటుగా విద్యను అందించండి

అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలను మంగళవారం అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి.వి.ఎన్. కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన టీచింగ్ మరియు నాన్– టీచింగ్ సిబ్బంది ఇన్ టైమ్ అవుట్ టైమ్ హాజరు, విద్యార్థుల హాజరు, తరగతి గదులు, విద్యార్థులు అభ్యసన సామర్థ్యాల పరిశీలన మరియు ఉపాధ్యాయులుతో ముఖాముఖి, విద్యాశక్తి క్లాసుల పనితీరు, ఎంసెట్, జెఈఈ, నీట్ తరగతుల 17 నిర్వహణ, ఎన్ ఎంఎస్ఎస్ క్లాసులనిర్వహనగురించిసమీక్షించారు. అనంతరం స్టాఫ్ మీటింగు నిర్వహించి విద్యార్థుల నమోదు శాతము, హాజరు శాతము మరియు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల మధ్యాహ్న భోజనము మరియు ఆదర్శ పాఠశాల వసతిగృహ పరిశీలన చేశారు. ఈ భోజనము, స్టాకు, వంటగదులు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రిన్సిపాల్ కవిత ఉపాధ్యాయులు మరియు వసతి గృహం వార్డెన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ రికార్డులను సరిచేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి

– రెవెన్యూ అధికారులకు సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి ఆదేశం

– పోతబోలు గ్రామపంచాయతీలో భూరికార్డుల పరిశీలన



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** భూ రికార్డుల శుద్ధి కార్యక్రమం (ఎఫ్ పోలర్ – ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్)లో భాగంగా మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మంగళవారం పోతబోలు గ్రామపంచాయతీ పరిధిలో భూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా చల్లా కళ్యాణి మాట్లాడుతూ రైతులందరికీ న్యాయం జరిగేలా భూ రికార్డులను సరిచేసి, రీ–సర్వే పూర్తి చేసి,ఎఫ్‌పోలర్‌రికార్డులప్రకారం సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ దిశగా అధికారులుప్రత్యేకంగా కృషి చేయాలన్నారు. అనంతరం కొన్ని సర్వే నంబర్లను ప్రత్యక్షంగా పరిశీలించి,పనితీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజల సమస్యలనువిని,రైతులకు తక్షణ పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు పఠాన్‌ఖాదర్‌ఖాన్,తహసిల్దార్,డిప్యూటీతహసిల్దార్,మండలసర్వేయర్, పంచాయతీఅండ్‌రెవెన్యూసెక్రటరీలు,పెద్దసంఖ్యలోగ్రామస్థులు,రైతులు పాల్గొన్నారు.

# మనస్థాపం చెంది యువరైతు ఆత్మహత్య..



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండలంలోని చౌడ సముద్రం గ్రామం చెట్లవారిపల్లికి చెందిన జి. వెంకటస్వామి రెడ్డి కుమారుడు జి వంశీకృష్ణారెడ్డి బీటెక్ వరకు చదివి ఇంటి వద్ద వ్యవ సాయం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని కుటుంబ సభ్యులతో అడిగేవాడు. కుటుంబ సభ్యులు వ్యవ సాయంలో నష్టం రావడంతో రోజుల గడుస్తున్న కొద్ది యువకుడు వంశీకృష్ణారెడ్డి పెళ్లి చేయరని మనస్థాపం చెంది ఈ నెల 10న పురుగు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడని తెలిపారు. కుటుంబీకులు బాధి తున్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించి, అక్కడ నుంచి స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ ఆసుత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమ వారం అర్థరాత్రి మృతి చెందాడని ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నరసింహుడు తెలిపారు.